క్లుప్తంగా

పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలి



నాగిరెడ్డిపేట: పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టడంతో పాటు పైపులైన్ లీకేజీలను అరికట్టాలని ఎంపీవో శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. మండలంలోని వదల్‌పర్తి పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



రామారెడ్డి: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎంపీపీ దశరథ్‌రెడ్డి అన్నారు. బుధవారం కన్నాపూర్ సర్పంచ్ రాజనర్స్‌తో కలిసి ఆయన డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, ఉపసర్పంచు అంజల్‌రెడ్డి, రైతు కమిటీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, కసర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి భూమిని కాపాడాలి



కామారెడ్డి రూరల్: మండలంలోని గర్గుల్ గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కోరారు. బుధవారం గ్రామస్తులతో కలిసి సర్పంచ్ చింతల రవితేజగౌడ్ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

నీతి ఆయోగ్ కేంద్రంలో శిక్షణ



భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు డెల్ టెక్నాలజీస్ సంస్థతో పాటు నీతి ఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ మిషన్ సంస్థ ఆధ్వర్యంలో బెంగుళూరులో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలికలు పోటీ ప్రపంచాన్ని ఏవిధంగా ఎదుర్కోవాలనే విషయమై ఎం.వైష్ణవి, జి. మీనాక్షి, ఎస్. రిషిక అనే విద్యార్థినులు వివరించినట్లు గైడ్ టీచర్ బాల గంగాధర్, హెచ్‌ఎం శ్రీనాథ్ తెలిపారు.

బోరు బావి తవ్వకం



భిక్కనూరు: ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు జెడ్పీ ద్వారా నిధులు ఖర్చు చేస్తున్నట్లు జెడ్పీటీసీ తాటిపాముల పద్మ నాగభూషణంగౌడ్ పేర్కొన్నారు. బుధవారం భిక్కనూరులోని శ్రీసిద్దరామేశ్వరాలయం ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం బోరుబావి తవ్వకం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తున్కి వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహరెడ్డి, ఏఎంసీ చైర్మన్ భగవంత్‌రెడ్డి, వైస్‌చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగభూషణంగౌడ్, ఆలయపునర్‌నిర్మాణకమిటీ సభ్యులు బసవయ్య, తాటికొండ బాబు, నేతలు బాపురెడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టుల పంపిణీ



లింగంపేట: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గోపాల్‌పేటకు చెందిన జేఎస్ఎం హస్పటల్, ఎంపీటీసీ ఇందిర టై, బెల్టులు వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు బాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌రెడ్డి, శ్రీనివాస్, సాయికిరణ్, సాయిలు, కిషన్ ప్రసాద్, కిషోర్‌రెడ్డి, బాబుజాని, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, లావణ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల చేయూత

రామారెడ్డి: మండలంలోని రెడ్డిపేటకు చెందిన కాశ పండరి భార్య సుధ ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో చికిత్స నిమిత్తం పండరితో కలిసి చదువుకున్న 1996 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ. 34 వేలు ఆర్థిక సహాయం అందించారు. చికిత్సకు రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పినట్లు వారు వెల్లడించారు. దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని వారు కోరారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- ఓటర్లకు ఐడీ కార్డుల పంపిణీ

సాక్షి, నెట్‌వర్క్: ప్రజాస్వామ్య పురోగమణానికి నాంది పలికే శక్తిగల ఓటు హక్కును వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ర్యాలీలు, మనవహారం చేపట్టారు. ప్రజాస్వామ్య సమాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింస సాధనం ఓటు హక్కు అన్నారు. రాజ్యాంగం పౌరులందరికీ సమాన ఓటు హక్కును కల్పించిందని, అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావు లేకుండా ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణిస్తారని పేర్కొన్నారు. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం కోసం యువత అత్యంత చిత్త శుద్ధితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరులకు స్ఫూర్తిగా నిలవలన్నారు. మద్నూర్ మండలంలో బాన్సువాడ ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు విలువ గురించి తెలియజేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీవో సూచించారు. ఎల్లారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనునాయక్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ కాశీ నారాయణ, ఎంపీపీ మాధవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ సుధాకర్, మున్సిపల్ కమీషనర్ జగ్జీవన్‌తో కలిసి ఆయన ఆర్డీవో కార్యాలయం నుంచి గాంధీచౌక్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. బాన్సువాడలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్, జిల్లా వృత్తి విద్యాధికారి సలాం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.



నస్రుల్లాబాద్ గురుకులంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో డీపీవో శ్రీనివాస్‌రావు



రాజంపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు



బాన్సువాడలో..



ఎల్లారెడ్డిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



మద్నూర్‌లో ఓటరు కార్డు అందజేస్తున్న ఆర్డీవో రాజాగౌడ్



పెద్దకొడప్‌గల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



మద్నూర్‌లో ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ అనిల్‌కుమార్



నాగిరెడ్డిపేటలో..



గాంధారి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయం వద్ద..



గాంధారి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

బుడిమి సొసైటీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

బాన్సువాడ రూరల్: మండలంలోని బుడిమి సొసైటీ చైర్మన్‌గా బుధవారం తాడ్కోల్ గ్రామానికి చెందిన గంగుల గంగారాం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు సొసైటీ చైర్మన్‌గా పనిచేసిన పిట్ల శ్రీధర్ ఈనెల 16న పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో చైర్మన్ ఎంపికకు నోటిఫికేషన్ జారీ చేయగా గంగారాం ఒక్కరే నామినేషన్ వేయడంతో చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మురళీధర్‌గౌడ్ ప్రకటించారు. 2020 మార్చిలో జరిగిన సొసైటీ ఎన్నికల్లో చైర్మన్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీకే చెందిన పిట్ల శ్రీధర్, గంగుల గంగారాం ఆశించడంతో ఒకొక్కరు రెండున్నరేళ్ల పదవిలో కొనసాగాలని నేతలు నిర్ణయించిన



గంగారాంను అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు

ఒప్పందం మేరకు పిట్ల శ్రీధర్ రాజీనామా చేశారు. బాధ్యతలు స్వీకరించిన గంగారాంను మాజీ చైర్మన్ పిట్ల శ్రీధర్‌తో పాటు డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి క్రిష్ణమయ్య, తాడ్కోల్ గ్రామస్తులు, బీఆర్ఎస్ మండల నాయకులు అభినందించారు.

హాథ్ సే హాథ్ జోడో యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



ఎల్లారెడ్డి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం నుంచి చేపట్టనున్న హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్దన్‌రెడ్డి, అఫీజ్. పరంధాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన కల్పించాలి



జంగంపల్లిలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో



నాగిరెడ్డిపేట మండలం మాటూర్‌లో..

భిక్కనూరు: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీపీవో శ్రీనివాస్‌రావు సూచించారు. బుధవారం మండలంలోని జంగంపల్లిలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.
దోమకొండ: కంటి వెలుగు ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ఐకేపీ సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారి బాగ్యలక్ష్మి కోరారు. మండలంలోని అంచనూరులో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.
నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలంలోని మాటూర్ గ్రామంలో సర్పంచ్ క్రిష్ణారెడ్డితో కలిసి ఎంపీడీవో రఘు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 30వ తేదీ వరకు కంటి పరీక్షలు చేయించుకోవచ్చని సూచించారు.
ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని తిమ్మాపూర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ ఉషాగౌడ్, సర్పంచ్ దామోదర్ ప్రారంభించారు. కంటి సమస్య ఉన్న వారందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచితంగా కంటి అద్దాలు పొందాలని సూచించారు.

పంట వివరాల నమోదు



రామారెడ్డి: మండలంలోని ఇసన్నపల్లిలో ఏఈవో రాజేష్ పొలాలను పరిశీలించి పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సాగుకు సంబంధించి వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని ఆయన రైతులను కోరారు.
పెద్దకొడప్‌గల్: మండలంలోని కాస్లాబాద్‌లో ఏఈవో రూప వరి పంటను పరిశీలించి మొగి పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు.

ఉపాధి పనుల తనిఖీ

మద్నూర్: మండలంలోని శేఖాపూర్, మద్నూర్, డోంగ్లీ మండలంలోని మొగా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను బుధవారం కేంద్ర బృందం టీం లీడర్ గంగప్ప ఆధ్వర్యంలో సభ్యులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. మూడేళ్లుగా చేపట్టిన పనులను పరిశీలించారు. అదేవిధంగా ఇందిర క్రాంతి పథం ద్వారా మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు తదితరతవాటిపై ఆరా తీశారు.



చెక్ డ్యాం నిర్మాణ పనులు ప్రారంభం



భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో రిలయన్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చెక్‌డ్యాం నిర్మాణ పనులను ప్రారంభించారు. రైతుల సౌకర్యార్థం కోసం చెక్‌డ్యాం నిర్మిస్తున్నట్లు రిలయన్స్ పౌండేషన్ ప్రతనిధులు భూపతి, రమేషు అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ సాయిరెడ్డి, సర్పంచ్ కోకస్వామి ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు రాజిరెడ్డి, రాజయ్య, లింగారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కలెక్టర్



తాడ్వాయి: మండలంలోని క్రిష్ణాజివాడిలో జరుగుతున్న మన ఊరు –మన బడి పనులను బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. మరుగుదొడ్లు, విద్యుదీకరణ, తాగునీరు, ఫర్నీచర్, పెయింటింగ్, ప్రహరీగోడ, వంటగది తదితర పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట సర్పంచ్ భూషణం, అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఫిజియోథెరపి ద్వారా వైకల్యం దూరం

ఎల్లారెడ్డిరూరల్: చిన్నారులకు తరచూ ఫిజియోథెరపి చేయించడం వల్ల అంగవైకల్యం దూరమవుతుందని డాక్టర్ అరుణ్ పేర్కొన్నారు. బుధవారం ఎల్లారెడ్డి భవిత కార్యాలయంలో ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది శివకుమార్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం

దేవునిపల్లి శివాలయంలో మహాయజ్ఞం



కామారెడ్డి రూరల్: కామారెడ్డి పట్టణం దేవునిపల్లి శివాలయంలో బుధవారం మహాయజ్ఞం నిర్వహించారు. అనంతరం అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో మహరాజ పోషకులు ఎల్‌వి క్రిష్ణారావు, లోకోటి బాపురావు లక్ష్మీబాయి, శివభిక్ష కమిటీ ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతియాదవ్, ఉరుదొండ నరేష్, నీలం సుధాకర్, చిన్నోళ్ల గోపాల్‌రావు, బాపురావు, నీలం వెంకటి, పాత రాజులు, తన్నీరు శేఖర్, సాయాగౌడ్ పాల్గొన్నారు.

బీర్కూర్ నుంచి బాసరకు పాదయాత్ర

నస్రుల్లాబాద్(బీర్కూర్): మండల కేంద్రమైన బీర్కూర్ నుంచి బాసర వరకు సరస్వతి మాలాధార స్వాములు బుధవారం పాదయాత్ర చేపట్టారు. గురువారం వసంత పంచమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు. భక్తులు గంగారం, సుధాకర్, సంతోస్, గుడికొండ బాలకృష్ణ, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

జోడు లింగాలలో చండీ హోమం..

బీర్కూర్ జోడు లింగాలలో రాజ్య శ్యామల చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా గో పూజ, నవగ్రహ చండీ పారాయణ, కుంకుమ అర్చనలో భక్తులు పాల్గొన్నారు. ,కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు మాజీ జెడ్పీటీసీ ద్రోణ వల్లి సతీష్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

మాలతో వికారాబాద్‌కు మార్కండేయ భక్తులు



బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ నుంచి మార్కండేయస్వామి మాల ధరించిన భక్తులు దీక్ష విరమించేందుకు బుధవారం వికారాబాద్‌లోని శ్రీలక్ష్మీ అనంత పద్మానాభ స్వామి ఆలయానికి బయలుదేరారు. శ్రీనివాస్, సామల రఘు, చిరంజీవి, వాసుదేవ్, పండరి, మల్లెల ప్రవీణ్, అంకం శ్రీహరి శివకుమార్ మహేష్ తదితరులు ఉన్నారు.

పశువులకు చికిత్స



రాజంపేట: మండలంలోని ఆరెపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి చికిత్సలు చేశారు. ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ కొండహన్మండ్లు, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నర్మాలరాజు, పశువైద్యాధికారి అనిల్‌రెడ్డి, యూనివర్సిటీ ప్రొఫెసర్లు విశాల్, అనుదీప్‌రెడ్డి పాల్గొన్నారు.
తాడ్వాయి: మండలంలోని ఎర్రాపహాడ్‌లో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో ఉచితంగా గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించినట్లు సర్పంచ్ నర్సారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి రాంచందర్, ఎంపీటీసీ జలందర్‌రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, బీఎంసీ చైర్మన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

లింగంపేట: రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసినవారం అవుతామని ఎస్సై శంకర్ పేర్కొన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం వాసవి క్లబ్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, శ్రీకల్కి మానవ సేవా సమితి, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని పర్మళ్ల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్సై ప్రారంభించారు. రక్తదానం చేసిన యువతను ఆయన అభినందించారు. డాక్టర్లు బాలు, విశ్వనాథ్, మహేష్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఆరు నెలల్లో 653 యూనిట్లు రక్తాన్ని అందజేసినట్లు తెలిపారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసేందుకు సహకరించిన రాజాగౌడ్, పుట్ల అనిల్‌కు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్వయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫతియోద్దిన్, రెడ్‌క్రాస్ డివిజన్ కార్యదర్శి జమీల్,ఎర్రం చంద్రశేఖర్, శివకుమార్, లక్ష్మిపతి, ప్రభురాజ్, సిద్దిరాములు, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



పర్మళ్లలో రక్తదానం చేస్తున్న యువకులు

సంక్షిప్తం

అంబేడ్కర్ చిత్ర పటం ఏర్పాటు చేయాలి

ఎల్లారెడ్డి: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేడ్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని బీఎస్పీ నాయకుడు సాయిబాబా, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు లింగమయ్య బుధవారం ఆర్డీవో శ్రీనునాయక్‌కు వినతి పత్రం అందజేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

లింగంపేట: రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అప్పులపై టీజేఎస్ ఆధ్వర్యంలో 30, 31 తేదీల్లో ఢిల్లీలో తలపెట్టిన చలో కార్యక్రమ కరపత్రాలను టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నిజ్జన రమేశ్ ఆవిష్కరించారు.

వాలీబాల్, కబడ్డీ పోటీలు ప్రారంభం

తాడ్వాయి: మండలంలోని దేమికలాన్‌లో బుధవారం వాలీబాల్, కబడ్డీ పోటీలను సర్పంచ్ పోరాజు ప్రారంభించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నాగిరెడ్డిపేట: మండలంలోని నాగిరెడ్డిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని బుధవారం సర్పంచ్ సునీతరెడ్డి పరిశీలించారు.

బాసరకు ప్రత్యేక బస్సులు

బాన్సువాడ టౌన్: వసంత పంచమి సందర్భంగా బాన్సువాడ నుంచి బాసర పుణ్యక్షేత్రానికి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ డీఎం సదాశివ్ తెలిపారు.

బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజంపేట: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఎంపీపీ స్వరూప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్వంతరావ్, అహ్మద్ అలీ,మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నల్లవెల్లి తదితరులు ఆవిష్కరించారు.

దుప్పట్ల పంపిణీ

రాజంపేట: మండలంలో ఎల్లారెడ్డిపల్లి, ఎల్లారెడ్డిపల్లి తండా పంచాయతీల్లో రిన్యూ సోలార్ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. సర్పంచ్ బీరయ్య, సోలార్ సంస్థ ప్రతినిధులు శాతావహన, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

చైర్మన్‌ను సన్మానించిన నాయకులు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కాశి నారాయణను మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సామెల్ సన్మానించారు.

తహసీల్దార్‌కు డీలర్ల సన్మానం

దోమకొండ: నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కౌషికను రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఆశంశెట్టి పోశయ్య, కార్యదర్శి మన్నె మల్లారెడ్డి, డీలర్లు షమ్మీ, రాజు, రాము, సురేందర్ సన్మానించారు.